ముస్లింలకు కలెక్టర్, మేయర్ శుభాకాంక్షలు

ఖిలావరంగల్, మార్చి 30: రంజన్ పండుగ నిర్వహించుకుంటున్న ముస్లింలకు కలెక్టర్ సత్యశారద, మేయర్ గుండు సుధారాణి శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం విశిష్టత అని వారు పేర్కొన్నారు. నెల రోజులపాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తుచేశారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

కవయిత్రి వకుళ వాసుకు ద్వితీయ బహుమతి

పోచమ్మమైదాన్, మార్చి 30: ఉదయ సాహితీ, తెలంగాణ (సాహిత్య వికాస వేదిక) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కవితా పోటీల్లో హనుమకొండకు చెందిన కవయిత్రి వకుళవాసు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో కోనసీమ జిల్లాకు చెందిన నాగజ్యోతికి ప్రథమ బహుమతి, నెల్లూరు జిల్లాకు చెందిన సుధీర్‌కుమార్‌కు తృతీయ బహుమతి పొందారు. తెలంగాణకు చెందిన వకుళవాసు ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారని వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య తెలిపారు. తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వకుళవాసు కవయిత్రి రాసిన 'రేపటి కవనాన్నై' కవితకు బహుమతి పొందారు.

కళాక్షేత్రం ఏర్పాటుకు కృషి చేస్తా : ఎమ్మెల్సీ

గిర్మాజీపేట, మార్చి 30: కళాకారుల అభ్యున్నతి కోసం జిల్లాలో కళాక్షేత్రం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ సభ్యులు మండిబజార్‌లో సారయ్యను కలిసి ఉగాది పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పేద కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడల శివ, జనగాం రాము, పులి గణేశ్, నాట్యాచార్యులు భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

'పాస్టర్‌ను హత్యకు వారిని శిక్షించాలి'

కాశీబుగ్గ/వరంగల్‌చౌరస్తా, మార్చి 30: ఏపీలోని రాజమహేంద్రవరం జిల్లా కొవ్వూరు వద్ద జరిగిన పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ అనుమానాస్పద మృతికి కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని క్రిస్టియన్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నర్సంపేటరోడ్డులోని బేతస్థ బాపిస్ట చర్చి, లేబర్‌కాలనీ సీబీసీ చర్చి ఆధ్వర్యంలో వేర్వేరుగా ర్యాలీ నిర్వహించారు. అలాగే, వరంగల్ క్రైస్తవ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సీబీసీ చర్చి నుంచి తెలంగాణ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా 187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి.
Cont: VRN Developers & Builders-9700101918.
NTW-000

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నల్లబెల్లి: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ: మండలకేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజల్లో పాల్గొన్న భక్తులు

సంగెం: కుంటపల్లిలోని ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రజలు

ఘనంగా ఉగాది వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- జిల్లావ్యాప్తంగా పంచాంగ శ్రవణం
- షడ్రుచులను ఆరగించిన ప్రజలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఆదివారం జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లిపాది తలంటు స్నానాలు ఆచరించి, కొత్త దుస్తులు ధరించారు. ఇంటి గుమ్మాలు, దుకాణా సముదాయాలను మామిడి తోరణాలతో అలకరించారు. తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సంవత్సరమంతా మంచి జరగాలని కోరుకున్నారు. అనంతరం షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆరగించి భక్ష్యాలు స్వీకరించారు. తర్వాత ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నర్సంపేట పట్టణంలోని శివాలయం, అయ్యప్ప ఆలయం, ద్వారకపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. లక్నేపల్లిలో ప్రధాన అర్చకుడు మాడుగుల బాబాశర్మ పంచాంగ పఠనం చేశారు. అలాగే, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని నల్లబెల్లిలోని ఆయన స్వగృహంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి నేతృత్వంలో నాయకులు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్కరించారు. వర్ధన్నపేట మండలంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో వేదపండితులు పంచాంగ శ్రవణం చేశారు. దుగ్గొండి మండలంలోని నాచినపల్లి రామాలయం, కేశవపురంలో వేంకటేశ్వర ఆలయంలో అర్చకులు పంచాగ శ్రావణం చేశారు. కరీమాబాద్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపురం మండలవ్యాప్తంగా ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించారు. నెక్కొండలోని రామలింగేశ్వరస్వామి ఆలయం, హనుమత్, లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి, భవానీ శంకరస్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. సంగెం మండలంలోని ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వరంగల్‌లోని భూ నీళా సమేత గోవిందరాజస్వామి ఆలయం, కాశీవిశ్వేశ్వరాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాశీవిశ్వేశ్వరాలయంలో పంచాంగ శ్రవణం చేశారు. కాశీబుగ్గ రంగనాథస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం చేశారు. గీసుగొండ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్లలో ఉగాది వేడుకలు జరిగాయి. కొమ్మాల శ్రీల క్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. హనుమకొండ స్నేహనగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం చేశారు. వరంగల్ ములుగురోడ్డులోని గురుధామంలో శివానంద ప్రతిభ, ఉత్తమ పౌరపురస్కారాలను శివానందగురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ ఆధ్వర్యంలో అందించారు. శివనగర్‌లోని సీతారాచంద్రస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం చేశారు. ఓరుగల్లు కోటలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. పడమర కోటలోని గణపతి మండపం వద్ద కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

ఖిలావరంగల్: శివనగర్ రామాలయంలో సీతారామచంద్రస్వామి నవరాత్రి పూజలు ప్రారంభించిన ఆలయ ట్రస్టు సభ్యులు

పోచమ్మమైదాన్: ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేస్తున్న త్రిపురనేని గోపీచంద్

నన్నపునేని నరేందర్ కార్యాలయంలో..

వరంగల్ పెరుకవాడలోని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ఉగాది పచ్చడి అందజేశారు. పలువురు నన్నపునేనిని సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మోడెం ప్రవీణ్, పొగాకు సందీప్, విజయ్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

ఖిలావరంగల్, మార్చి 30: జిల్లాలోని నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దరఖాస్తుదారులు రేషన్, ఆధార్ కార్డులు కలిగి ఉండాలని తెలిపారు. అలాగే, వయస్సు 21 నుంచి 55 ఏళ్లు, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పథకానికి మాత్రం వయస్సు 21 నుంచి 60 ఏళ్ల ఉండాలని సూచించారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలలోపు ఉండాలన్నారు. గతంలో ప్రభుత్వ సంస్థల నుంచి లబ్ది పొందిన వారు అనర్హులన్నారు. మీసేవ ద్వారా జారీ చేసిన కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు విధిగా సమర్పించాలన్నారు. ఓబీఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, వాహనాల కోసం దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు 80 శాతం, రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ ఉంటుందన్నారు. స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 2547 యూనిట్లు, వ్యవసాయం, పశు సంవర్ధక, హార్టికల్చర్, సిరికల్చర్ పథకంలో 228 యూనిట్లు, మైనర్ ఇరిగేషన్‌కు వంద శాతం సబ్సిడీతో 54 యూనిట్లు, కరెంటు మోటర్లకు వందశాతం సబ్సిడీతో 40 యూనిట్లు, సోలార్ పంపుసెట్లు, బోర్‌వెల్స్ కోసం వందశాతం సబ్సిడీతో 3 యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. జిల్లాకు 3442 యూనిట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

గ్రూప్-1లో రాకేశ్‌కు 78వ ర్యాంకు

రాయపర్తి, మార్చి 30: ఇటీవల విడుదలైన గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల్లో బంధన్‌పల్లికి చెందిన యువకుడు 78వ ర్యాంకు సాధించాడు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ఇల్లందుల భాగ్యమ్మ-నర్సయ్య దంపతులది నిరుపేద కుటుంబం. వారి ఏకైక కుమారుడు రాకేశ్ ప్రాథమిక విద్యను గ్రామంలోని ఎంపీపీఎస్‌లో చదివాడు. అనంతరం కొత్తూరులోని జడ్పీహెచ్ఎస్‌లో 2012-13 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన అతడు 9.3 జీపీఏ సాధించాడు. హనుమకొండలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఉచితంగా సీటు పొందాడు. ఇంటర్ పూర్తి చేసిన రాకేశ్ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ (కెమికల్ ఇంజినీరింగ్) పూర్తి చేశాడు. విద్యాభ్యాసం అనంతరం పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న రాకేశ్ గతేడాది రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో వర్ధన్నపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో 491 మార్కులు సాధించాడు. ర్యాంకులు నిర్ణయిస్తున్న క్రమంలో రాకేశ్‌కు స్టేట్ 78వ ర్యాంక్ వచ్చింది. దీంతో అతడిని గ్రామస్తులు అభినందించారు.

వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

వరంగల్, మార్చి 30: నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ ప్రధాన అర్చకుడు భద్రకాళీ శేషు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణాభిషేకం చేసి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మీ సురేందర్ వచ్చారు. వారిని ఈవో శేషుభారతి స్వాగతం పలికారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఐనవోలు రాధాకృష్ణ శర్మ పంచాంగ శ్రవణం గావించారు.

ఉత్సాహంగా గురుకుల వార్షికోత్సవం

వేడుకలను ప్రారంభిస్తున్న డీసీవో అపర్ణ

రాయపర్తి, మార్చి 30: మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలల వార్షికోత్సవాన్ని గురుకుల ప్రిన్సిపాల్ సముద్రాల సరిత సారథ్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అలాగే, గురుకులం ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకానికి ఎంపిక కావడంతో గురుకుల ఉద్యోగులతో పాటు విద్యార్థినులు వేడుకలను రెట్టించిన ఉత్సాహంతో నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అపర్ణ ముఖ్య అతిథిగా హాజరై భవిష్యత్ లక్ష్యాలపై విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురుకుల ఉద్యోగులు లీల, అలుగు రమ్యసుధ, సృజన, కల్పన పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దినసరి కూలీ మృతి

- దండెంపై దుస్తులు ఆరేస్తుండగా ఘటన
- మాధవనగర్ కాలనీలో విషాదం

సాంబయ్య(ఫైల్)

చెన్నారావుపేట, మార్చి 30: ఉగాది పండుగ రోజు మండలంలోని ఎల్లాయగూడెం పరిధి మాధవనగర్ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాలనీకి చెందిన అరికెల సాంబయ్య(39) దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పండుగ పూట స్నానం చేసి తన దుస్తులను ఉతికి ఇంటి ఎదుట ఉన్న రేకులపై ఆరేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. సాంబయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉగాది సందర్భంగా పూజలు చేసి పిల్లలతో సంతోషంగా గడపాల్సిన సమయంలో సాంబయ్య మృతితో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. మృతుడి భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

కొమ్మిడి చెరువు మొత్తం వ్యాపించిన తామెర పూల మొక్కలు

చెరువంతా తామెర మొక్కలు

నర్సంపేట: మండలంలోని ముత్తోజిపేట శివారులో ఉన్న కొమ్మిడి చెరువు (కొమ్మాయి కుంట) మొత్తం తామెర పూల మొక్కలతో నిండిపోయింది. నీరు కనిపించకుండా తామెర ఆకులు విస్తరించాయి. వేసవి కావడంతో మూగజీవాలు నీరు తాగేందుకు చెరువులోకి వెళ్తుంటాయి. ఈ తామెర పూల మొక్కల వల్ల మూగజీవాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు కింద ప్రస్తుతం 40 ఎకరాల ఆయకట్టు ఉంది. తామెర మొక్కలు చెరువంతా వ్యాప్తి చెందడంతో సాగునీరు పంటలకు అందడం కష్టంగా మారిందని రైతులు వాపోతున్నారు. అదేవిధంగా మత్స్యకారులు చెరువులో పోసిన చేప పిల్లలు ప్రస్తుతం పెరిగి పెద్దవయ్యాయి. తామెర మొక్కల వల్ల చేపల వేటకు వెళ్లలేకపోతున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెరువులోని తామెర పూల మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

సమాజహితం కోసం పని చేయడం అభినందనీయం

విష్ణు, చైతన్యను సన్మానిస్తున్న డీసీపీ

కాశీబుగ్గ, మార్చి 30: సులక్ష్య సేవా సమితి ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా సమాజ హితం కోసం సేవలు అందించడం అభినందనీయమని ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ అన్నారు. కాశీబుగ్గలోని వివేకానంద విద్యా కేంద్రంలో సులక్ష్య సేవా సమితి 12వ వార్షికోత్సవాన్ని ఆదివారం వ్యవస్థాపక అధ్యక్షుడు మండవ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ హాజరై మాట్లాడుతూ ఉగాది పచ్చడిలో ఎలాగైతే షడ్రుచులు ఉంటాయో.. జీవితంలో ఎత్తుపల్లాలు ఉంటాయన్నారు. అన్నింటినీ సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. యువత సోషల్ మీడియా వల్ల మూలాలను మర్చిపోయి మన సంస్కృతీ సంప్రదాయాలకు దూరం అవుతుండడం బాధాకరమన్నారు. అంపశయ్య నవీన్ మాట్లాడుతూ సులక్ష్య సేవా సమితి చేపట్టిన ఎన్నో కార్యక్రమాల్లో తాను పాల్గొని సమాజ అభ్యున్నతికి పాటుపడడం ఆనందంగా ఉందన్నారు. విద్యాసంస్థలు ప్రైవేట్ పరం అవడం, అన్ని స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం ద్వారా తల్లి లాంటి తెలుగు భాష అంతరించిపోవడం శోచనీయమన్నారు. అనంతరం వివేకానంద విద్యా కేంద్రంలో పని చేస్తున్న శిక్షకులను సత్కరించారు. కార్యక్రమంలో విష్ణు, చైతన్య, సాయికిరణ్, కోడం వినయ్, ప్రణీత్, వంశీ, సంతోష్ పాల్గొన్నారు.

కవి గిరిజా మనోహర్‌బాబుకు ఉగాది పురస్కారం

ప్రముఖ కవి గన్నమరాజు గిరిజా మనోహర్‌బాబును సన్మానిస్తున్న కృష్ణవేణి కళా సమితి నిర్వాహకులు

పోచమ్మమైదాన్, మార్చి 30: సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు, హనుమకొండ విశ్రాంత ఆచార్యులు, ప్రముఖ కవి, రచయిత గన్నమరాజు గిరిజా మనోహర్‌బాబుకు ఉగాది జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా కృష్ణవేణి కళాసమితి వరంగల్ ఆధ్వర్యంలో కొత్తవాడలోని పద్మశాలీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజా మనోహర్‌బాబు సాహిత్య రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి, కృష్ణవేణి కళా సమితి తరపున ప్రత్యేకంగా ఈ పురస్కారం అందజేశారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కళా సమితి అధ్యక్షుడు పట్నాల శ్రీనివాస్-మాలతితో పాటు నగరానికి చెందిన 40 మంది కవులు, 35 మంది బాలకవులు పాల్గొన్నారు. కవి సమ్మేళనంలో హాజరైన కవుల్లో మహ్మద్ సిరాజుద్దీన్, ప్రగళ్లపాటి రాజ్‌కుమార్, గజవెల్లి నరసింహస్వామి, అరవింద శనిగరపు రాజ్ మోహన్, బిటావరపు శ్రీమన్నారాయణ, నక్క కుమారస్వామి, వనపర్తి పద్మావతి, అరుణ కీర్తి పతాకరెడ్డి, ఉదయశ్రీ, సంగీత, ఈగ భవాని, దోమల భిక్షపతి, సింగర్ సాణశ్రీ, దుర్గాచారి, బాలకవులు అభినందన, అక్షర, హాసిని, విద్యావతి, ప్రిన్సిపాల్ కల్యాణ్‌రామ్, రాజేంద్రప్రసాద్, బి.సత్యనారాయణ, శిరీష, వ్యాఖ్యాతగా మల్లోజు సత్యనారాయణ పాల్గొన్నారు.

పాత ఫర్నిచర్ దుకాణాల్లో తరచూ అగ్నిప్రమాదాలు

సాకరాశికుంట వద్ద ఉన్న పాత ఫర్నిచర్ దుకాణాలు

కరీమాబాద్, మార్చి 30: పాత ఫర్నిచర్ దుకాణాల్లో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతుండడంతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 30 వరకు పాత ఫర్నిచర్ షాపులు ఉన్నాయి. వ్యాపారులు కనీస నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో పలుమార్లు పాత ఫర్నిచర్ దుకాణాల్లో భారీ అగ్ని ప్రమాదాలు జరిగాయి. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది నానా అవస్థలు పడ్డారు. ఇటీవల రాత్రి సమయంలో ఓ దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు, నిర్వాహకులు మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం చిన్నది కాబట్టి పెద్దగా నష్టం జరగలేదు. ఇలా తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతుండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని, షాపుల నిర్వాహకులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల కాలనీల ప్రజలు కోరుతున్నారు.

శ్రీవినాయక కాలనీలో మౌలిక వసతులు కరువు

కాలనీలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

కరీమాబాద్, మార్చి 30: మౌలిక సౌకర్యాలు లేక శ్రీవినాయక కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వసతులు కల్పించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగి వినతిపత్రాలు ఇచ్చినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. వరంగల్ 43వ డివిజన్ నాయుడు పంపు సమీపంలోని శ్రీవినాయక కాలనీలో నేటికీ మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. కాలనీలో సుమారు 30 ఇండ్లు ఉన్నా రోడ్లు, డ్రైనేజీలు నిర్మించలేదు. మురుగునీరు కాలనీల్లో నిలుస్తుండడంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కవి సమ్మేళనంలో ఓరుగల్లు కవులు

కవితను వినిపిస్తున్న శ్రీనివాసరావు

పోచమ్మమైదాన్, మార్చి 30: హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన కవి సమ్మేళనంలో ఓరుగల్లుకు చెందిన నలుగురు కవులు పాల్గొని, తమ గళం వినిపించారు. హనుమకొండకు చెందిన పొట్లపల్లి శ్రీనివాసరావు, నెల్లుట్ల రమాదేవి, బిల్లా మహేందర్, ఎండీ అన్వర్ కవి సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వసంత కోకిల మీద జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని వారు తెలంగాణ కవితాగానం చేశారు. అలాగే, హనుమకొండ వడ్డెపల్లిలోని జీంఎంఆర్ బృందావన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో చండీ ఉపాసకులు సాయికృష్ణశర్మ సిద్ధాంతి పంచాంగ పఠనం చేశారు.

జాగర్లపూడికి ఉగాది పురస్కారం

కరీమాబాద్: ఉగాది పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రెవెన్యూ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ చేతులమీదుగా ఉర్సులోని శ్రీనాగేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు జాగర్లపూడి శ్రీరామ శర్మ ఉగాది పురస్కారం అందుకున్నారు.

టీటీడీ కల్యాణ మండపంలో పంచాంగ శ్రవణం

పోచమ్మమైదాన్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం పంచాంగ శ్రవణం గావించారు. ప్రముఖ సంస్కృత పండితుడు సముద్రాల శఠగోపాచార్యులు విశ్వావసు నామ సంవత్సరం ఫలితాలను వివరించారు. దేవుడిపై అత్యంత భక్తి విశ్వాసం కలిగి ఉండాలని, అప్పుడే అనుకున్న శుభ ఫలితాలు సాధిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ రామిరెడ్డి కృష్ణమూర్తి, కనపర్తి రఘువీర్, తెన్నేటి వసుంధర, బన్న శ్రీకాంత్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

4న దత్తక్షేత్రంలో నక్షత్ర పూర్వక నవగ్రహ యాగం

విశ్వావసు నామ సంవత్సరం, చైత్రమాసం సందర్భంగా వరంగల్ ములుగురోడ్డులోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో ఏప్రిల్ 4న సాయంత్రం 5.30 గంటలకు నక్షత్ర పూర్వక నవగ్రహ యాగం నిర్వహించనున్నారు. ఈ ఏడాది షష్ఠగ్రహ కూటమి ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భక్తుల ఆయురారోగ్యాలు, క్షేమం కోసం స్వయంగా దత్త విజయానంద తీర్థస్వామి స్వామిజీ యాగం చేస్తున్నారని దత్తజ్ఞాన బోధసభ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ వైవీ వామన్‌రావు తెలిపారు. ఈ యాగంలో పాల్గొనే ప్రధాన సేవాక